సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
సోమవారం 27 జనవరి 2025 , పేజీలు 08
అదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



- రెప రెపలాడిన ముువ్వన్నెల జెండా
- ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు
-ఆదిలాబాదు,నిర్మల్,ఆసిఫాబాదు కుమ్రంభీ, మంచిర్యాల జిల్లాలలో పతాకావిష్కరణలు చేసిన జిల్లా పాలనాధికారులు - ఆకట్టుకున్న వివిధ విభాగాలకు చెందిని శకటాల ప్రదర్శనలు



పతాకావిష్కరణ చేస్తున్న ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పతాకావిష్కరణ చేస్తున్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



పతాకావిష్కరణ చేస్తున్న ఆసిఫాబాదు కుమ్రంభీ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



పతాకావిష్కరణ చేస్తున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఆదిలాబాదులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,నిర్మల్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్,ఆసిఫాబాదు కుమ్రంభీ జిల్లాలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,మంచిర్యాల జిల్లాలో కుమార్ దీపక్‌లు పతాకవిష్కరణలు చేశారు.జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసారు.

ఘనంగా గణతంత్ర

## దినోత్సవ వేడుకలు



2 లో

# రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు

- గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ఆకట్టుకున్న నిత్య, శకటాల ప్రదర్శనలు
- 170 మంది అధికారులకు అవార్డులు



**మంచిర్యాల జనవరి 26, సూర్య మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటం సాగించి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు పోరాట యోధులకు రాజ్యాంగ రూపకర్తలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జోహార్లు తెలిపారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులచే గౌరవ వందనం స్వీకరించి కలెక్టర్ మాట్లాడారు. ( మిగితా3లో )

అర్హులైన ప్రతి కుటుంబానికి

# సంక్షేమ పథకాలు అందిస్తాం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే!

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 జనవరి సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అర్హులైన చిట్టచివరి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వెంకటాష్ దోత్రే అన్నారు.ఆదివారం సమీకృత కలెక్టర్ భవన



సముదాయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నదని తెలిపారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు నేటి నుండి అర్హులకు అందిస్తామని తెలిపారు. (మిగితా2లో)

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి,జనవరి 26,మేజర్ సూర్య న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు.ఆదివారం మండలంలోని గట్టేపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని, జాబితాల్లో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ స్థితిగతులను మెరుగుపరచుకోవాలన్నారు. జాబితాలో పేర్లు లేని వారు అధైర్యపడకుండా సంక్షేమ పథకాలు ఒక నిరంతర ప్రక్రియన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిమ్మ ఇళ్లు ,రేషన్ కార్డు , ఆత్మీయ భరోసా , రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాల ను దశలవారీగా ఇవ్వడం జరిగిందన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నాలుగు రకాల సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటిడిఎపిఓ కుష్బూ గుప్తా, డిఆర్డిఏ పిడి రాథోడ్ రవీందర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, ఎమ్మార్వో ప్రవీణ్,ఎంపీడీవో భాస్కర్ జిపి ప్రత్యేక అధికారి జీవన్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్ టి ఏ విటల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### ప్రజల ఆమోదంతోనే

## సంక్షేమ పథకాల అమలు


### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల ఆమోదంతోనే అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలం ర్యాలీ, గడ్ పూర్ గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావులతో కలిసి లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో అనేక కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని



అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి అమలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి పథకాలు అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో హాజీపూర్ మండలం ర్యాలీ-గడ్ పూర్ గ్రామంలో పథకాల అమలులో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు సంవత్సరానికి 12 వేల అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో 20 రోజులు, అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.



గతంలో దరఖాస్తు చేసుకొని ఉండి, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన వారికి ఖచ్చితంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి కుటుంబానికి

## సంక్షేమ పథకాలు అందిస్తాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు నేస్తం, వరి పంటకు బోనస్, ఆయిల్ ఫామ్ పంట విస్తరణ కోసం ప్రోత్సాహాలు అమలు చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 51523 మంది రైతులకు, రూపాయలు 465.84 రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ కూలీగా కనీసం 20 రోజులు పని చేసిన వారికి వారి జీవనస్థితిగతులు మెరుగుపరచడానికి ఆర్థిక సహాయం అందించనున్నదని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు జిల్లాలో 7000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల మంజూరు కోసం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రేషన్ కార్డు అవసరమన్న కుటుంబాలను గుర్తించి, గ్రామ వార్డు సభల ద్వారా వారికీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అభయ హస్తన్ గ్యారంటీ పథకాల కింద 2024 డిసెంబర్ వరకు జిల్లాలో, 98 లక్షల 26 వేల 991 మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 69,636 పేద కుటుంబాలకు దాదాపు 2146 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏందిరా మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలని వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లో సేవలు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఐదు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించామని ఇప్పటికే మూడు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. సాగునీటి రంగం కోసం కొమురం భీం




ప్రాజెక్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం 176 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, దీని ద్వారా నూతనంగా 21 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి రానున్నదని తెలిపారు. రైతు కుటుంబంలో యజమాని చనిపోయినప్పుడు ఆ కుటుంబాన్ని ఆసరా కోసం ఐదు లక్షల రూపాయలను బీమా కింద అందజేయడం జరుగుతున్నదని 2024 సంవత్సరంలో 215 రైతు కుటుంబాలకు 10 కోట్ల 75 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో విద్యాశాఖ అభివృద్ధి కోసం 721 పాఠశాలల్లో 9 కోట్ల 33 లక్షల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని రైతాంగ భూ సమస్యల నివారణ కోసం భూభారతి రెవెన్యూ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అన్ని మ్యాడ్యూలలో పెండింగ్ లో ఉన్న 19463 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సేవలు మరింత బలోపేతం చేయడానికి, మెరుగైన వైద్య సేవలు శస్త్ర చికిత్సలు, ప్రసవాల సంఖ్య పెంచడానికిగణనీయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం జిల్లాలో జిల్లాలో 10 సంక్షేమ వసతిగృహాలలో 481 మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యన అభ్యసిస్తున్నారని తెలిపారు. గిరిజన అభివృద్ధి కోసం 50 ఆశ్రమ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో 10315 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యనుఅభ్యసిస్తున్నట్లు తెలిపారు. మహిళ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ కింద 973 అంగని వాడి



కేంద్రాల ద్వారా 8568 గర్భిణీలు, 200 మంది దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకారణాలు అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఇప్పటివరకు అర్హత గల 1,39 వేల 782 మంది దారిద్ర రేఖ కొద్దిగా నా కుటుంబాలకు 314 చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతినెల బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామనితెలిపారు. జిల్లాలో పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు ఈ సంవత్సరం వనమాసం కార్యక్రమం కింద 53 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణకై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో ఒక వెయ్యి 90018 మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం, 21 కోట్ల 27 లక్షల 46,500 అందించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు ప్రతిష్టంగా నిర్వహించడానికి, యువత డ్రగ్స్ గంజాయి వంటి వ్యసనాలకు డ్రగ్స్ నిరోధించడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటానికి ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు పూర్తి మద్దతును అందిస్తూ డ్రగ్స్ నిర్మూలనకై కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిర్మాణాత్మకమైన రీతిలో సలహాలు సూచనలు సహకారం అందిస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క (దానసరి అనసూయ ) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, అడిషనల్ కలెక్టర్లు డేవిడ్, దీపక్ తివారి, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ డిఎస్పి చిత్తరంజన్, అన్ని శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

76వ గణతంత్ర వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు.ఎంపిడిఓ కార్యాలయంలో, గ్రామ పంచాయతీ లో ఎంపిడిఓ అంజత్ పాషా, పోలీస్టేషన్లో ఎస్సై గుంపుల విజయ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో యుగేందర్,ప్రభుత్వాసు పత్రిలో వైద్యాధికారిని ప్రవళిక , సహకార బ్యాంకు లో సీ ఈ ఓ విజయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్రశేఖర్,ఐకెపి కార్యాలయంలో ఎపిఎం జగదీశ్వర్,వెటర్నరీ ఆసుపత్రిలో పశు వైద్యాధికారి సురేష్, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కలాం, కుసుంరావు, సెడ్మకి తుకారం,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. బ్లూమింగ్ బర్డ్, గ్రేస్ మెమోరియల్, ఇండియన్ పబ్లిక్,నవోదయ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చిన్నారుల నృత్యాలు చూపారులను అలరించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీపీ పేందూర్ మోతిరాం, మాజీ జెడ్పిటిసి సెడ్మకి ధృపతబాయి, మాజీ రాథోడ్ బయన బాయి ఉత్తం నాయక్,పంచాయతీ కార్యదర్శి గణేష్,మాజీ ఎంపిటిసి ఇస్తేకార్ అహ్మద్, గోగర్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచులు నిసార్ అహ్మద్, ఇనూస్, నాయకులు పెందుర్ ఆనంద్ రావు, మునీర్ అహ్మద్, కుద్దుస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### నిత్య జనగణమన జాతీయ గీతాళాపన

## ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం

### - జాతీయ జెండా ఆవిష్కరించిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**బెల్లంపల్లి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి




పోలీసు శాఖ వారి సహకారంతో నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ఈ రోజుతో ప్రథమ వార్షికోత్సవం పూర్తి చేసుకోవడం



జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద 40 అడుగుల ఎత్తయిన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశ భక్తి సమైక్యత భావం పెరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సంవత్సరం నుండి నిర్వహిస్తున్న జనహిత సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి బ్రాంచి పాఠశాల విద్యార్థులతో బ్రాంచి పాఠశాల నుండి రామ టాకీస్ చౌరస్తా వరకు 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ప్రజల్లో దేశ భక్తిని సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు దేశం కోసం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలను మరియు సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి మనకు భద్రత కల్పిస్తున్న సైనికులని గుర్తు చేసుకొని జాతీయ గీతాన్ని గౌరవించాలి అనే సద్దుదేశంతో జనవరి 26వ తేదిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రారంభించబడి బెల్లంపల్లి పోలీసు శాఖ మరియు ప్రజల సహకారంతో ఈ రోజు ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరిగిందని, గత సంవత్సరం కాలంగా ప్రతి రోజు ఉదయం 8 గంటలకి నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం విజయవంతం కొరకు సహకారం అందిస్తున్న పోలీసు శాఖకు , ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు,వివిధ సంఘాల నాయకులు, అధికారులు,మీడియ సోదరులకు, ప్రజలకు, జనహిత సభ్యులకు మరియు వాకర్స్ అసోసియేషన్, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరి సహకారం ఎల్లవేళలా ఇలాగే కొనసాగిస్తూ నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ద్వారా బెల్లంపల్లి పట్టణాన్ని రాష్ట్రంలో ప్రత్యేక స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ సిఐ దేవయ్య, బ్రాంచి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది,జనహిత సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు

**మొదటి పేజీ తరువాయి...**

భారత దేశ భవిష్యత్ కోసం పోరాడిన నాయకుల ఆశయ సాధనకు మరియు జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.జిల్లా అభివృద్ధి పథంలో ప్రజలు అధికార యంత్రాంగం సహకారంతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటామని అన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు రాబోయే రోజుల్లో మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాల ద్వారా చేపడుతున్న, చేపట్టిన అభివృద్ధిని ప్రవేశపెట్టారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం నూతన రేషన్కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించి పారదర్శకంగా అర్హుల జాబితా రూపొందించి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుచున్నది. మీ-సేవ కేంద్రాలు, కుల



గణన సర్వే, ప్రజాపాలన కార్యక్రమాలలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి గ్రామసభలు, వార్డుసభలలో చదివి వినిపించి జాబితాలో రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుచున్నది. ఈ పథకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించి అర్హత గల ప్రతి ఒక్కరికి వర్తింపచేయడం జరుగుతుంది.

**మహాలక్ష్మి పథకం :** జిల్లాలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్.టి.సి. బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 1 కోటి 30 లక్షల 51 వేల 682 మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. తద్వారా మహిళలకు 32 కోట్ల 47 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది. మంచిర్యాల జిల్లాలో 1 లక్షల 13 వేల 75 మంది లబ్ధిదారులకు 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్ అందించడం జరుగుచున్నది.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ :** జిల్లాలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం క్రింద పేదలకు



కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా మంచిర్యాల జిల్లాలో 6 వేల 950 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. ఇందుకు గాను ప్రభుత్వం సుమారు 11 కోట్ల 14 లక్షల రూపాయలు ఖర్చు చేసింది..

**గృహజ్యోతి పథకం:** విద్యుత్ బిల్లుల భారం తగ్గించి అల్పాదాయ వర్గాల వారి గృహాలలో చీకట్లను పారద్రోలి విద్యుత్ వెలుగులు నిపేందుకు గృహజ్యోతి అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. మంచిర్యాల జిల్లాలో మార్చి-2024 నుండి డిసెంబర్-2024 వరకు జీరో బిల్లు లబ్దిదారులకు ప్రభుత్వం 41 కోట్ల 48 లక్షల రూపాయల రాయితీ అందజేసింది.

**రుణ మాఫీ:** దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలో 1 లక్ష రూపాయలు, రెండవ విడతలో 1 లక్షా 50 వేల రూపాయలు, మూడవ విడతలో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయల వరకు ఏకకాలంలో రుణం మాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండుగ జరుపుకుంటున్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం క్రింద 64 వేల 493 మంది రైతన్నలకు 543 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది.

**ఇందిరా మహిళ శక్తి:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు క్యాంటీన్లు, మీ-సేవ కేంద్రాలు, చిన్న పరిశ్రమలు ఇతర వ్యాపార విభాగాల ఏర్పాటుకు బ్యాంక్ లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుచున్నది. 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల అమ్మకం వాహనాన్ని లబ్దిదారులకు అందించడం జరిగినది.

నూతన మెనూ అమలు : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులు సంక్షేమంలో భాగంగా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచి నూతన మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము..

**ఇందిరమ్మ ఇండ్లు :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జరిపిన సర్వేలో ఇంటి స్థలం ఉండి పక్కా ఇల్లు లేని వారు 82 వేల 161 మంది, ఇంటి స్థలము లేని వారు 50



వేల 912 మందిని గుర్తించడం జరిగినది.జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడం కోసం జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నది.

వ్యవసాయ రంగం : వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుచున్నది. 2023-24 యాసంగి సీజన్లో 1 లక్షా 53 వేల 664 మంది రైతులకు 170 కోట్ల రూపాయలు జమ చేయడమైనది. జిల్లాలో 83 వేల 114. మంది రైతులను రైతుభీమా ప్రయోజనం క్రింద చేర్చి 149 మంది రైతులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున 7 కోట్ల 45 లక్షల రూపాయలు చెల్లించడం జరిగినది. ఇకపై రైతు భరోసా ప్రత్యేకంగా అమలుకు అన్ని



చర్యలు చేపట్టడం జరుగుతుంది.

### ఆకట్టుకున్న నృత్యాలు...శకటాల ప్రదర్శన.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నృత్య కళా ప్రదర్శన అలాగే గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టార్లు శకటాలు అధికారులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అటవీశాఖ వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య ,రవాణా శాఖ ఆయా శాఖల శకటాలను ప్రదర్శించారు,అలాగే వీటితోపాటు వివిధ శాఖల వారీగా వారి వారి శాఖల్లో ఉత్పత్తి చేస్తున్న లేదా అందజేస్తున్న వస్తువులను తెలియజేస్తూ పరేడ్ గ్రౌండ్లో స్టాల్స్ ఏర్పాటు చేశారు.వీటిలో వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య, ఐ సి డి ఎస్, ఎస్టీ మైనార్టీ,అటవీ,విద్య సైన్స్, ఏర్పాటు చేశారు. నృత్య కళాప్రదర్శనలో ఆకట్టుకున్న పలువురికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు.జిల్లాలోని వివిధ శాఖల 170 మంది అధికారులకు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కార పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు పాలనాధికారి సభవత్ మోతిలాల్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ అగ్గిడి భాస్కర్,అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ రత్నపురం ప్రకాష్, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

### - ఏడి రాథోడ్ సుదర్శన్

**సోన్, జనవరి 26 సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలను మండల కేంద్రంలోని సంఘం పేట గ్రామంలో ఆదివారం జిల్లా ఎడి మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని సంక్షేమ పథకాల జాబితాలో అర్హులైన వారి పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంగం పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 49 రేషన్ కార్డులు 44 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 రైతు భరోసా 359 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాల హామీ పత్రాలను అందించారు. సంగం పేట గ్రామంలో వంద శాతం సంక్షేమ పథకాలు వచ్చాయని అన్నారు. ఇట్టి నాలుగు సంక్షేమ పథకాలలో నేటి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఏడి రాజేశ్వర్, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్ ఏవో వినోద్ కుమార్ ఐకెపి ఏ పీఎం గంగామణి ఏపీవో మంజుల, ప్రగతి, సంధ్య, పంచాయతీ కార్యదర్శి ప్రియంకా రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుకర్ రెడ్డి ట్రస్మ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, అంబేకర్ ప్రసాద్,రమేష్ రెడ్డి ,బర్మదాస్ బొడ్డు లక్ష్మణ్ గంగాధర్ గ్రామ మాజీ సర్పంచ్ విలాస్, రాజేశ్వర్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వింధ్యా పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**సారంగాపూర్, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని వింధ్యా స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ జరిపి అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు





పలువురిని ఆకట్టుకున్నాయి .క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రమేష్ ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య ,.పూజ, కె.పల్లవి, లక్ష్మీ, మంజుల ,సౌజన్య, సులోచన, ఏ.పల్లవి ,శ్రేని, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

“76 వ గణతంత్ర దినోత్సవ” వేడుకలను పురస్కరించుకొని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయము నందు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు జాతీయ పతకావిష్కరణ కార్యక్రమము



ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ సంధర్భముగా కమీషనర్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలమే భారత స్వతంత్ర్యమని వారు చూపిన మార్గంలో మనమందరం నడవాలని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరచి నేటి 76 వ వసంతాలు జరుపుకుంటున్నామని ఇతర దేశాలతో పోలిస్తే మనం ఈ ప్రజా సౌమ్య దేశంలో ప్రతి ఒక్కరికి విలువ గౌరవం దక్కుతున్నాయంటే మనకు ఆ మహానుభావుడు అందించిన రాజ్యాంగ హక్కుల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు, మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ వేడుకలలో చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి,గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో - ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఆర్.పి లు, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**జన్నారం, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలోగల లోతొరె బావి నుంచి శనివారం రాత్రి ఇతరులకు అనుమానం రాకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు తమ సిబ్బంది మాటు వేసి పట్టుకోవడం జరిగిందని ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. గత కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా వాగులో నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందని, తమ సిబ్బంది కళ్ళు కప్పి తరలిస్తుండడంతో పగడ్బందీ పథకంతో పట్టుకొని ఇంధన్ పల్లి రేంజ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ పట్టుబడిన ట్రాక్టర్ దేవుని గూడా గ్రామానికి చెందిన గుండా మహిపాల్ రెడ్డి దని గుర్తించినట్లు కారం శ్రీనివాస్ తెలిపారు.



# ఘణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిర్యాని,జనవరి26,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తిర్యాని తాసిల్దార్



కార్యాలయంలో తాసిల్దార్ సూర్యప్రకాష్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించగా పిఏసిఎస్ కార్యాలయంలో ఫ్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్ చుంచు కాంగ్రెస్ పార్టీ జెండాను అధ్యక్షులు చిత్తారిసాగర్, బీఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ ఎంపీపీ మర్సకొల శ్రీదేవి, సిపిఎం పార్టీ జెండాను అధ్యక్షులు రంగు లచ్చ గౌడ్, గౌడ సంఘం జెండాను మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జెండాను అధ్యక్షులు మల్యాల అశోక్, ఆటో యూనియన్ జెండాను అధ్యక్షులు కుదిరే మల్లేష్, రజక సంఘం జెండాను అధ్యక్షులు బూసి సంతోష్లు ఆవిష్కరించారు. సందర్భంగా తాసిల్దార్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రజా పాలనలోమండలం అభివృద్ధిలో ముందుందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఈరోజు రొంపల్లి గ్రామంలో ప్రారంభించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి మండల ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గుడిహత్నూర్లో...**

76 గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కవితా రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేందర్ మండల ప్రజల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్, అబ్దుల్ హై పశు వైద్యశాలలో



డాక్టర్ శ్రీకాంత్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్యాంసుందర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రమేష్ పి ఎస్ ఎస్ చైర్మన్ సంజీవ్ ముండే పూనాగూ రైతు వేదిక కార్యాలయంలో ఏఈ ఓ స్రవంతి , సీత గొంది హైస్కూల్లో,ఎంఈఓ రాథోడ్, ఉదయ్ రావ్,జెడ్పి హైస్కూల్లో తోషంలో గోపాల్ సింగ్ తిలావత్ మోడల్ స్కూల్లో తోషం ఆశ్రమ (బాలుర) పాఠశాలలో ఎన్ గంగారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కరుణాకర్ ఐకెపి కార్యాలయంలో ఏపీఎం లీలారాణి మండలంలోని గ్రామపంచాయతీలలో కార్యదర్శులుణ జాతీయ జెండాలను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి సూప సూపర్డెంట్ మాణిక్ ప్రభు, నాయకులు ఆడే శీలా, జాదవ్ రమేష్ జమీర్, జమీల్,తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లిలో...**

మండలంలోనీ మండల ప్రజా పరిషత్, ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ పంచాయతీ, అంగన్వాడి సెంటర్లలో అమర వీరుల ఫోటోలకు పూలమాలలు వేసి 76 వ గణతంత్ర దినోత్సవం జెండా ఎగురవేసి పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించిన అనంతరం పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేసి మిఠాయిలు పంచారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, తహసిల్దార్ మునావర్ షరీఫ్, ఎం



పి ఓ సుధాకర్ రెడ్డి, ఆర్ ఐ జాఫర్, డి.టి.మాధవి ధౌలత్ రావ్, ఏపీవో గోవర్ధన్ సింగ్, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, పలు పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది, మండల రాజకీయ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడలో..**

మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో గల జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో 70 6వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉపన్యాస పోటీలు దేశభక్తి గేయాలు ఆలాపించడం



జరిగింది. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగామణి , గ్రామ ప్రథమ పౌరుడు తాజా మాజీ సర్పంచ్ గంగారం,మాజీ సర్పంచులు నరాల రవీందర్,మోతీరామ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

**బెజ్జూర్లో....**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భూమేశ్వర్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రవీణ్,మండల విద్యాధికారి కార్యాలయంలో జి.సునీత,అటవీ క్షేత్ర అధికారి కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ ముసవీర్,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరీ శంకర్మం,డల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీలోనూ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెజ్జూర్ మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు వేసిన వివిధ రకాల వేషధారణలు వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయి.



**నేరడిగొండలో...**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలను బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు



ప్రభుత్వ అధికారులచే ఘనంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, పథకాలను ఆవిష్కరించినారు. వాంకిడిలో ఇందిరమ్మఇండ్లు 161,రైతు భరోసా 191,రేషన్ కార్డులు105,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 49, లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరులందరికి కచ్చితంగా పథకాలు అందజేయాలనీ అన్నారు. ఎంతో ఆశతో చూస్తున్న ప్రజలకు ప్రభుత్వం గుర్తించి అందజేయాలని ఇవ్వాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, మాజీ ఎంపీపీ సజన్, డాక్టర్ జహీర్, నాన్నక్ సింగ్, రాజు యాదవ్, అనిల్ యాదవ్, ప్రజలు ఉన్నారు.

**మందమర్రిలో....**

మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏజీఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.రమేష్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి



వచ్చిందన్నారు. బ్రిటీషు సామ్రాజ్యం నుంచి భారత దేశం విముక్తి పొంది సొంత రాజ్యాంగాన్ని అమలు చేసుకోగా,1947లో భారత్ స్వాతంత్ర్యం పొందినప్పటికీ సొంతంగా రాజ్యాంగం అంటూ లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాణంలో భాగంగా ఒక కమిటీ ఏర్పాటైందని అందులో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, బీఆర్ అంబేద్కర్, బీఎన్ రావ్‌తో పాటు మరికొందరు సభ్యులుగా ఈ కమిటీలో ఉండి నవంబర్ 26,1949లో రాజ్యాంగం రూపొందించారని తెలియజేసారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం స్కూల్ విధ్యార్డులకి మిఠాయిలు పంపిణి చేసారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, కోఆర్డినేటర్ నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి,సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల.సునీత, తిరుమల మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**నస్పూర్లో...**

నస్పూర్ మున్సిపాలిటీలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ జాతీయ పథకావిష్కరణ చేసినారు. అనంతరం నస్పూర్ మున్సిపాలిటీలో వివిధ శాఖలలో



ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మందిని గుర్తించి, శాలువాతో ప్రశంసా పత్రాలతో, సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మేనేజర్ కరుణాకర్, వార్డు సభ్యులు, సానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరిలో....**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి,ఎంపీడీవో



అంజద్ పాషా జాతీయ పథకావిష్కరణ చేస్తున్న సమయంలో దారం చిక్కుముడి వీడకపోవడంతో జాతీయ పతాకం తట్టుకుంది. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది భవనం పైకి వెళ్లి దారం చిక్కు ముడి తీయగా ఎంపిడిఓ పతకావిష్కరణ చేశారు.

**బోథ్‌లో....**

స్థానిక బోథ్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మండల కేంద్రంలో లోని ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఎమ్మార్వో , ఎంపీడీవో , గ్రామపంచాయతి కార్యాలయలయాలలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని వివిధ పాఠశాలలో ని విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో అందరిని ఆకర్శించారు..పాఠశాలలకు సంభందించిన విద్యార్థులు వేడుకలో భాగంగా విద్యార్థులు పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు, ఈ ప్రదర్శనలో ముఖ్యంగా దేశభక్తి గీతాలను నృత్యాలుగా ప్రదర్శించారు.

**సారంగాపూర్‌లో...**

సారంగాపూర్ మండల కేంద్రంలోని వివేకానంద ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో జర్నలిస్టులు వారధిగా నిలవాలి

## .... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పథకాల అమలులో జర్నలిస్టులు వారధిగా నిలవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జిల్లా పౌర సంబంధాల అధికారి వై .సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసినందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన భూమిక పోషించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



ప్రజా సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని అందుకు జర్నలిస్టులు తోడ్పాటును అందించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనం భాగంగా జర్నలిస్టులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకుల పురస్కారం

**ఇచ్చోడ, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ భీమేష్ కి జిల్లా



కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం,మంత్రి షబ్బీర్ అలీ వారి చేతుల మీదుగా పోలీసు శాఖలో ఉత్తమ సేవలను అందించిన సిఐ బిమేశ్ కు అవార్డును అందించారు.సిఐ భీమేష్‌ను ఇచ్చోడా పోలీస్ శాఖ, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రాలు అందజేత

**గుడిహత్నూర్,జనవరి 26 , మేజర్ సూర్య న్యూస్:**

విధి నిర్వహణలో కనబరిచిన గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో నిధులు



నిర్వహిస్తున్న ఏఎస్ఐ రాథోడ్ బలిరాం కు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన స్ గణతంత్ర దినోత్సవం వేడుకలలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా గుడిహత్నూర్,పోలీస్ స్టేషన్ ఆయనకు పోలీస్ సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ విద్యుత్ సెక్షన్ గా తిర్యాణి

**తిర్యాణి జనవరి 26 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఉత్తమ సెక్షన్‌గా తిర్యాణి మండల విద్యుత్ శాఖ అధికారి రవీందర్ సబ్ ఇంజనీర్ సౌమ్యశ్రీ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఉన్నతాధికారుల చేతుల మీద ఆదివారం రోజున వరంగల్ లో ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అసిస్టెంట్ లైన్మెన్ గా హనుమండ్ల అరుణ్ కుమార్ జిల్లా విద్యుత్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు దీంతో మండలంలోని విద్యుత్ అధికారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మన మండలం ఉత్తమ సెక్షన్ గా ఎంపిక కావడం తమకెంతో సంతోషంగా ఉందని లైన్ ఇన్స్పెక్టర్లు రామ్ రెడ్డి, కమలాకర్, అసిస్టెంట్ లైన్మెన్ నిరంజన్ కృష్ణలు తెలిపారు. అలాగే ఉత్తమ అవార్డు గ్రహీత అరుణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ భవన్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల,జనవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గీతారెడ్డితో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంతో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన ఉపాధ్యాయుడు

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్ :**

తిర్యాని మండలంలోని ఉల్లపిట్ట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్నే లక్ష్మినారాయణ రాష్ట్ర స్థాయి చదరంగం క్రీడాపోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి తిర్యాని మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తీసుకురావడం పట్ల మండల ప్రజలు, ఉద్యోగ,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో ఈ నెల 19న జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో లక్ష్మినారాయణ ప్రథమ స్థానంలో నిలిచి ఈ నేల 23,24 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో మొత్తం 78 మంది క్రీడాకారులు పాల్గొనగా లక్ష్మినారాయణ మొదటి



నాలుగు రౌండ్ లలో విజయం సాధించి 5,6 రౌండ్ లలో డ్రాగా ముగించుకుని 6 రౌండ్ లలో 5పాయింట్లు పొంది జాతీయ స్థాయిలో జరిగే చదరంగం పోటీలకు ఎంపికయ్యారు.కాగా గోవాలో వచ్చేనెల ఫిబ్రవరిలో నిర్వహించే జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో ఆయన పాల్గొననున్నారు.

### అర్హులందరికీ పథకాలు అందేలా

## అధికారులు చర్యలు తీసుకోవాలి

### - నవేగావ్ గ్రామంలో కొత్త పథకాల ప్రొసీడింగులను అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ - తెలంగాణ రాష్ట్రమంతట ఈరోజు 4 కొత్త పథకాలు ప్రారంభోత్సవం

**ఇచ్చొడ, జనవరి 26,సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని నవేగావ్ గ్రామంలో నిర్వహించిన పథకాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే లబ్ధిదారులకు ప్రొసీడింగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అందరికి పథకాలు అందేలా చూస్తామని ఎవరు ఆందోళన చెందొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, జెడ్పి సీఈఓ జితేందర్ రెడ్డి, ఎంపీడీవో కొండ లక్ష్మణ్, రెవెన్యూ అధికారి రామారావు రాథోడ్,మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పాండురంగ్, నెరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, గోపుల వినోద్, పట్ల దినేష్, ఎండ్ మైసన్, నర్వడే రమేష్, సాబీర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలను అందజేస్తాం

### .... జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే

**వాంకిడి జనవరి 26 , సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన లబ్ధిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం వాంకిడి మండలంలోని జైత్ పూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో జైత్ పూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని 100% అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందజేస్తామన్నారు. ఈ నెల 21,22,23,24 నాలుగు రోజుల పాటు గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లపై అర్హులైన వారి జాబితాను గ్రామసభలో చదివి వినిపించడం జరిగిందన్నారు. జాబితాలో అభ్యంతరాలు, పేర్లు లేని ఆరులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ 100 శాతం ఇవ్వడం జరుగుతుందని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని వివరించారు. కోవా లక్ష్మి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి వర్తింపజేయడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలన్నారు అనంతరం మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఏ ఎస్ పి చిత్తరంజన్, తహసిల్దార్ రియాజ్ అలీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని పక్కనపెట్టి అర్హత పత్రాల పంపిణీ

**బెల్లంపల్లి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వము నూతన నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం జనవరి 26 నుండి ప్రారంభించాలని చెప్పిన విధంగా ఆదివారం తాండూర్ మండలం గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ కార్యదర్శిని కనీసం వేదిక వద్దకు



కూడా రానివ్వలేదు, తను ప్రజలలో ఒకరిగా కూర్చున్నారు, చివరికి పత్రాలు అందజేసే సమయంలో కూడా తనను పిలవలేదు. వేదిక దగ్గర ఉన్న నాయకులు కొంతమంది అధికారులు ఆ యొక్క పత్రలను లబ్ధిదారులకు అందజేశారు.

## జన్నారంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జన్నారం, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం వేళలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నృత్యాలు చేస్తూ ప్రభాతభేరి మోగించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఠాకూర్ శశికళ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజ వర్ధన్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ విజయ్ కుమార్, అటవీ డివిజన్ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, ఇంధన్ పల్లి రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్, అగ్రికల్చర్ కార్యాలయంలో ఎంఏవో శ్రీలత, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, అదేవిధంగా కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఇతర కుల సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మండల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరుళైన లబ్ధిదారులకు నాలుగు పథకాలను అందజేస్తాం

**- జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందొద్దు**
**- అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి**

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్**



అర్హులైన లబ్ధిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాలు అందిస్తామని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరు తదితర పథకాలు 100% అమలు చేయుటకు కొఠారి గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కోఠారి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అడిషనల్ కలెక్టర్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.మండలంలో కొఠారిగ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, 100% అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందజేస్తామన్నారు. గత నాలుగు రోజుల పాటు గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై అర్హులైన వారి జాబితాను గ్రామసభలో చదివి వినిపించడం జరిగిందన్నారు. జాబితాలో అభ్యంతరాలు, పేర్లు లేని ఆరులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ 100 శాతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హులై ఉండి జాబితా లో పేరు రానటువంటి లబ్ధిదారులు మరల దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని వివరించారు. మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి వర్తింపజేయడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇల్లు 108, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 12 మంది, రైతు భరోసాలో 306 మంది, గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన రేషన్ కార్డుల లబ్ధిదారులకు 15 మందికి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అంతకు ముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ ప్రజలు ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమం వద్ద ఎస్సై గుంపుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో అంజాద్ పాషా, తాసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్, పంచాయతీ కార్యదర్శి సతీష్ రావు,కాంగ్రెస్ నాయకులు మునీర్ హైమద్, లక్ష్మణరావు, కుసుం రావు, నానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోవలక్ష్మి

**బెల్లంపల్లి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని కుంట రాములు బస్తిలో ముర్క్యారి చంద్రయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ ను అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ తో



కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ క్రికెట్ పట్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఎంతో క్రేజ్ ఉందని బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు పుట్టినిల్లు అని తెలిపారు. దీంతో క్రికెట్ క్రీడ ఈ ప్రాంత యువకులకు క్రికెట్ పై శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్ స్థాయిలో ఇక్కడ బాక్స్ క్రికెట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ పలువురు నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూల ఐక్యత సభ కరపత్రం ఆవిష్కరణ

**మంచిర్యాల టౌన్,జనవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ లో జనవరి 28 న ఖమ్మం లో జరుగు రెండు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యూ)ల ఐక్యత సభను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం లో కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో హిందుత్వ,బ్రాహ్మణ, పార్లమెటరీ ఫ్యాసిజం అన్ని రంగాల్లో ముద్దుకు వస్తుందని నేడు విద్యారంగంలో కుడా దిని ప్రభావం మొదలైందని.విభజించు పాలించు అనే సిద్ధాంతంతో విద్యాలయాల్లో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మతోన్మాదాన్ని, కుల ఉన్మాదాన్ని రగిలిస్తూ సమాజాన్ని కులాలుగా,మతాలు విడగొడుతూ పాలన సాగిస్తుంది.రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగాన్ని విస్మర్శిస్తూ,గురుకులాల్లో రోజుకో విద్యార్థి పిట్టలోలె రాలిపోతున్న,స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్మెంట్స్ రాకుండా ఎందరో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్న, కనీస పట్టింపు లేకుండా నియంత పాలన కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇలాంటీ ప్రత్యేకమైన పరిస్థితుల్లో శాస్త్రీయ విద్య ధ్యేయంగా,సమ సమాజ స్థాపన లక్ష్యంగా,రాష్ట్రంలో ఒకే ఎజెండాతో పని చేస్తున్న రెండు పి.డి.ఎస్.యు ల కలయిక విద్యార్థి లోకం కోరుకుంటుందని అన్నారు.గత పది సంవత్సరాలుగా వేరు వేరు నిర్మాణంలో ఉన్న పీ.డి.ఎస్.యు జనవరి 28 తారీకున ఖమ్మం నగరంలో జరిగే ఐక్యత సభలో ఒకే నిర్మాణంలోకి రాబోతుందని. ప్రగతిశీల భావాలు కలిగిన బలమైన విప్లవ విద్యార్థి సంఘంగా పనిచేస్తున్న పిడిఎస్‌యూల కలయికకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు.ఈ సభలో విద్యార్థులు,మేధావులు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాజేష్,అశోక్,తిరుపతి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పథకాలు లబ్ధిదారులకు పంపిణీ

**లక్ష్మణ చంద, జనవరి 26సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పథకాలలో భాగంగ ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపికైన వడ్యాల్ తండా గ్రామంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్నాల రాజేశ్వర్ చేతుల మీదుగా ఎంపికైన నూతన పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అంబాజీ, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎస్సై సుమలత,ఏఈఓ పవిత్ర, వడ్యాల్ తండా మాజీ సర్పంచ్ వెంకట్రావు, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ సురేష్, కాంగ్రెస్ నాయకులు రజనీకాంత్, రవి, అజ్గర్, శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా గణతంత్ర వేడులకు

**తలమడుగు జనవరి 26 సూర్య మేజర్ న్యూస్:**

స్వతంత్రం సాధించుకున్నాక భారతదేశాన్ని అభివృద్ధి వైపు సమకాలిన రాజ్యాన్ని నిర్మిస్తూ ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగం అమలు పొందిన రోజుగా ప్రతి సంవత్సరం జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం ప్రజలంతా కూడా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని మండల తహసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. తలమడుగు మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలలలో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సంక్షేమ సంఘాలలో యువజన సంఘాలలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొని త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరిస్తూ త్రివర్ణ వైపు



చూస్తూ గౌరవంగా సెల్యూట్ చేస్తూ బ్రిటిష్ రాజ్యం నుంచి భారత రాజ్యాంగం వైపు మలుచుకున్న రోజుగా ప్రతి ఒక్క భారతీయుడు కూడా గర్వంగా తలెత్తుకొని దేశ ఔన్నత్యాన్ని చాటే రోజుగా అందులో భాగంగానే మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించాక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మండల అధికారులు పాల్గొని విజయవంతం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ అధికారులను గ్రామస్తులను అలరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బహూకరించారు. ఈ పాఠశాలలో ప్రతి సంవత్సరం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతిలో ఎవరైతే ఉత్తీర్ణత సాధిస్తారు వారికి మొదటి రెండవ ప్రోత్సాహక ఆర్థిక బహుమతులను సంజీవరావు అందజేస్తారు ఆయనతోపాటు ఈ సంవత్సరం ఆనంద్ రెడ్డి 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌ల సందర్భంగా పదివేల రూపాయలను టిఫిన్ కోసం అందజేసి సభ ప్రాంగణంలో విద్యార్థులను చూసి మంత్రముగ్ధులై ఆయన స్వయంగా బాకుమారుడు చదువుకున్న పాఠశాల నేను చదువుకున్న పాఠశాల ఏదో ఒకటి చేయాలని ఆశయంతో నేను సంపాదించే పది శాతం పేదలకు న్యాయం చేస్తా అందులోనే విద్యార్థులకు కూడా ఇప్పటినుంచి ప్రతి సంవత్సరం రూ.10 వేలు అందజేసి రెండవ ప్రోత్సాహక ఆర్థిక బహుమతిని అందజేస్తానని హామీని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రావు, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో ప్రమోద్, సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గజానంద్ ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జన్నారం, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన పూజారి నగేష్ (47) అనే వ్యక్తి శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. ఆరు రోజుల క్రితం ఇరాక్ నుంచి వచ్చిన పూదరి నగేష్ జన్మనిచ్చిన గ్రామమైన చింతగూడకు వెళ్లి తన తండ్రిని కలిసి తిరిగి జన్నారం గ్రామంలో ఉంటున్న ఇంటికి తిరుగు ప్రయాణంలో రాత్రి మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు పక్కకు పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఆదివారం ఉదయం రోడ్డుపై అటుగా వెళ్తున్న కొందరు గ్రామస్తులు గుర్తించి మృతుని తండ్రికి సమాచారం ఇవ్వగా తండ్రి లచ్చన్న అక్కడికి వెళ్లి చూసి జన్నారం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.

## ప్రగతి మైదానంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**నస్పూర్, జనవరి 1, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో , అలాగే శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు.సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, సింగరేణి ఉన్నత పాఠశాల, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల గౌరవ వందనం జనరల్ మేనేజర్ స్వీకరించిన



అనంతరం, వారు మాట్లాడుతూ ఈ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి వెంకటేశ్వర్ రెడ్డి, దిశా నిర్దేశంలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలో , సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందని, అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడంలో ముందు ఉంటుందని తెలియజేశారు.అనంతరం 2024 సంవత్సరానికి ఉత్తమ ఉద్యోగులుగా అధికారులుగా గుర్తించిన వారిని, విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు, పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, సింగరేణి పాఠశాల, సింగరేణి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు మాలతీ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం 27 జనవరి 2024

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జనవరి 26, సూర్య మేజర్ న్యూస్**



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు,ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు నోటుబుక్స్, పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

### మైనారిటీ పాఠశాలలో

## అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**భైంసా టౌన్,జనవరి 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో 2025-2026వ విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీసీ,బైపీసీ ఫస్టియర్ కోర్సులలో ప్రవేశాలకై దరఖాస్తులను స్వీకరించనున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్ తెలిపారు. 5వ తరగతి ప్రవేశాలకై ఈనెల 18వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు,కళాశాల అడ్మిషన్లకు ఈనెల 18వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. అలాగే 5వ తరగతిలో 80 సీట్లకు గాను 60 సీట్లు మైనారిటీ విద్యార్థులకు, బీసీలకు 10,ఎస్సీలకు 5,ఎస్టీలకు 3,ఓసీలకు 2 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40,బైపీసీలో 40 మొత్తం 80 సీట్లకు గాను 60 సీట్లు మైనారిటీ విద్యార్థులకు మిగతా 20 సీట్లు మైనారేతర విద్యార్థులకు కేటాయించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పాఠశాల అడ్మిషన్లకు గాను 9603179180,7207467172,కళాశాల అడ్మిషన్ల కొరకు 9912135636,7331170839 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

## అందుకున్న రేషన్ డీలర్ నాగ సుధారాణి

**మందమర్రి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

చౌక దుకాణాల ద్వారా రేషన్ ను వినియోగదారులకు సక్రమంగా అందించినందుకు గాను ఉత్తమ రేషన్ డీలర్గా పట్టణంలోని మొదటి జోన్కు చెందిన రేషన్ డీలర్ నాగ సుధారాణి ఎంపికయ్యారు. మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు అందించడంలో నిరుపేదలకు అందుబాటులో ఉంటూ,ఎటువంటి పిర్యాదులు లేకుండా ఉత్తమ సేవలు అందించినందుకు గాను పట్టణానికి చెందిన నాగ సుధారాణి నీ ఉత్తమ డీలర్గా ఎంపిక చేసి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ డీలర్గా ఎంపికై ప్రశంసా పత్రం అందుకున్న సుధారాణి మాట్లాడుతూ తనకు ప్రశంసా పత్రం రావడానికి సహకరించిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులకు, మండల తహసిల్దార్ సతీష్ కుమార్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రభుత్వాసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముధోల్,జనవరి 26,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుప్రతి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముధోల్ గ్రామ పెద్దలు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

### కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ కృష్ణమూర్తి అనారోగ్య కారణంగా ఈనెల 9 వ తేదీన మృతి చెందడం జరిగింది, సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న సింగరేణి అధికారులు, సింగరేణి ఉద్యోగులు అందరూ కలిసి 50,500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం ఉదయం సివిల్ అధికారి ఎస్ఈ రాము ద్వారా కృష్ణమూర్తి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డివైఎస్ఈ ఎస్ శ్రీధర్, జెఈ దేవకుమార్, జెఈ విజయ్ కుమార్, సూపర్వైజర్ సమ్రాన్, వెంకటస్వామి, సదానందం, సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేసి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

### డిప్యూటీ ఆర్ఓ నజీర్ ఖాన్కు ప్రశాంసా పత్రం అందజేత

**సారంగాపూర్, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సారంగాపూర్ డిప్యూటీ ఆర్వో నజీర్ ఖాన్ సేవలకు గుర్తింపుగా బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించినప్పుడు వారికి ప్రశంసలు మరియు పదోన్నతులు అందుతాయని తెలిపారు. డిప్యూటీ ఆర్వో నజీర్ ఖాన్ అందించిన అటవీ పరిరక్షణ, అభివృద్ధి సేవలను కొనియాడుతూ ఈ ప్రశాంసా పత్రం అందజేసారు. చీఫ్ కన్జర్వేటర్ మాట్లాడుతూ అటవీ సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ప్రాధాన్యమైందని అందుకు కృషి చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలకు 30 వేల ఫర్నిచర్ ను అందించిన కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం

**మందమర్రి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు నార్లపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు 30 వేల రూపాయల విలువైన ఫర్నిచర్ ను జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూర్చునేందుకు సరిపడ కుర్చీలు లేకపోవడంతో విద్యార్థుల చదువులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఫర్నిచర్ అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లి దండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేగోండ శంకరయ్య పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు కంపాక్స్ బాక్స్ పెన్నులు పెన్సిల్లు అందజేశారు.

### పట్టణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మందమర్రి, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

76వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను పట్టణంలో పలు పార్టీలు, పాఠశాలలు, ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయల్లో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయులను స్మరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్సై శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ కిరణ్మయి, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సింగరేణి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శ్యామ్ సుందర్, పీహెచ్సీలో డాక్టర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ సెంటర్లోని సంజయ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జే రవీందర్, బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, సభ్యత్వ కన్వీనర్ కోలేటి శివ, టిడిపి కార్యాలయంలో సంజయ్ కుమార్, బిఎస్పి కార్యాలయంలో ముల్కల రాజేంద్రప్రసాద్, జనసేన కార్యాలయంలో మాయ రమేష్, శ్రీ చైతన్య పాఠశాలలో ఏజీఎం అరవింద్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్, మార్కెట్ ఏరియాలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిముద్దీన్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

### సంస్కార్ పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**భైంసా టౌన్,జనవరి 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం పిప్రి కాలనీలోని సంస్కార్ పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ చందూలాల్, పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్,హిందూ వాహిని చింతపండు మహేష్,డాక్టర్ ఆశమొల్ల మోహన్ జండా ఊపి విద్యార్థులతో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాదని వంటిదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భైంసా మండల జనరల్ సెక్రెటరీ ఆకాశ్ పటేల్,ఉపాధ్యాయ బృందం మమత, రజిత,కోమలి,శిరీష, శ్రావణి,ఉజ్వల,ధనశ్రీ,వైశాలి,స్వాతి, పోషకులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు క్రీడ వస్తువులు అందజేసిన యువ నాయకులు నరేష్

**సారంగాపూర్, జనవరి 26, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ మలక్ చించోలి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు నరేష్ మానవత హృదయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించే ఉద్దేశంతో 3000 విలువ చేసే క్రీడా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## తల్లిని చంపిన కాసాయి కొడుకు

### ..అనాధగా మారిన చిన్నారులు

**ముధోల్,26జనవరి,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని అష్టా గ్రామానికి చెందిన నిమ్మ చిన్న గజ్జన్న అనే వ్యక్తి మద్యానికి బానిస కావడం వల్ల తల్లికి వచ్చిన పెన్షన్ డబ్బులు తనకి ఇవ్వమని ఆడగగా డబ్బులు ఇవ్వక పోయే సరికి కోపంలో కర్రతో తల పై కొట్టి పక్కనే వున్న కోడవలితో తల పై మరియు చేతుల పై దాడి చేయగా అక్కడికక్కడే నిమ్మ ఈర బాయి( 60)మృతి చెందినట్లు ఎస్సై సంజీవ్ కుమార్ తెలిపారు. సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలనికి వెళ్ళి నిమ్మ ప్రణయ్ ఫిర్యాదు మెరకు ముధోల్ ఎస్సై కేసు నమోదు చేసి వున్నత అధికారులకు విషయం తెలిపారు. ముధోల్ సిఐ జి. మల్లేష్ నిందితుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలింనట్లు పేర్కొన్నారు. కన్న కొడుకే తన తల్లిని చంపడం గ్రామంలో కలకలంరెపింది. నానమ్మను తండ్రి చంపడంతో పిల్లలు అనాధలుగా మారారు. గ్రామస్తులు చందాలు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వ సహాయం కోసం చిన్నారులు ఎదురుచూస్తున్నారు కరోనా సమయంలో తల్లి మృతి చెందగా తన సొంత తల్లిని తండ్రి చంపి జైలు పాలు కావడంతో చిన్నారులు అనాధలుగా మారారు. ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని వేడుకుంటున్నారు. స్థానిక నాయకులు రావుల శ్రీనివాస్ తన వంతు గా రూ 10,000లు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా దాతలు సైతం స్పందించి చిన్నారులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.